ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.02.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బడ్జెట్ అనంతర వెబినార్ల పరంపరలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు అనే అంశంపై ప్రసంగిస్తారు.
2. రసాయనిక, అణ్వాయుద్ధాల ముప్పు ఉండే ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.
3. కెనడా ప్రధాన మంత్రి Mark Carney ఈ రోజు నుంచి మార్చి 2వ తేదీ వరకు మన దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు
4. ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్‌లో నిన్న జరిగిన కీలక సూపర్ ఎయిట్ మ్యాచ్ లో భారత్ జింబాబ్వేపై 72 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**PM-WEBINAR:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా “వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు ఆర్థిక వ్యవస్థ” అనే అంశంపై పోస్ట్ బడ్జెట్ వెబినార్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వెబినార్‌లో ప్రజా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాలు, బ్యాంకింగ్ రంగ సంస్కరణలు, ఆర్థిక రంగ నిర్మాణం, మూలధన మార్కెట్ల విస్తరణ, పన్ను సంస్కరణల ద్వారా జీవన సౌలభ్యం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. యూనియన్ బడ్జెట్ 2026-27లో ప్రాధాన్యత పొందిన కీలక అంశాలపై నిర్వహిస్తున్న పోస్ట్ బడ్జెట్ వెబినార్ల శ్రేణిలో ఇది మొదటిది. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రకటనల సమర్థవంతమైన అమలుకు ఈ వెబినార్లు దోహదపడతాయి. పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, మార్కెట్ భాగస్వాములు, ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు, మేధావి వర్గాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.

**NSD**

**CDS-DRDO CONCLAVE:**

భారత్ అణ్వస్త్రాల బెదిరింపులకు లొంగదని రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన సీబీఆర్ఎన్ సదస్సును ప్రారంభిస్తూ, రసాయన, జీవ, రేడియో ధార్మిక అణు పరిస్థితులను ఒక బెదిరింపుగా కాకుండా ఒక పర్యావరణంగా పరిగణించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కలుషిత వాతావరణంలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ సాంకేతికతతో తయారైన ఆధునిక సీబీఆర్ఎన్ రక్షణ పరికరాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, వ్యక్తిగత రక్షణ సామగ్రి ప్రత్యేక గ్యాడ్జెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ రెండు రోజుల సమావేశాన్ని Defence Research and Development Organisation నిర్వహిస్తోంది. సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం నిపుణులు విధాన నిర్ణేతలు ఇందులో పాల్గొంటున్నారు.

**NSD**

## CANADA PM INDIA VISIT:

కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఈరోజు నుంచి మార్చి 2వ తేదీ వరకు మన దేశంలో అధికార పర్యటన జరుపుతారు. భారతదేశంలో మార్క్ కార్నీ జరుపుతున్న తొలి అధికారిక పర్యటన. కాగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ప్రధానమంత్రి కార్నీ ఈరోజు ముంబైకు చేరుకుంటారని, వచ్చే రెండు రోజుల పాటు ఆయన వేర్వేరు వాణిజ్య సమావేశాల్లో పాల్గొని, భారతీయ - కెనడియన్ సీఈఓలు, పరిశ్రమ ఆర్థిక నిపుణులు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు అలాగే భారతదేశంలో ఉన్న కెనడియన్ పెన్షన్ నిధుల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలియచేసింది. మార్చి 1న ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. తదుపరి రోజు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి హైదరాబాద్ హౌస్‌లో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ఇరు నాయకులు ఇండియా-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కీలక ఖనిజాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన ఆవిష్కరణలు, ప్రజల మధ్య సంబంధాలు వంటి ముఖ్య రంగాల్లో కొనసాగుతున్న సహకారంపై సమీక్ష చేస్తారు. ప్రాంతీయ అంతర్జాతీయ పరిణామాలపై కూడా అభిప్రాయాలను పంచుకుంటారు. అనంతరం నిర్వహించనున్న ఇండియా-కెనడా సీఈఓల ఫోరమ్‌లో కూడా ఇరు నాయకులు పాల్గొంటారు. పరస్పర గౌరవం, ప్రజల మధ్య బలమైన బంధాలు పెరుగుతున్న ఆర్థిక సహకారం నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతోంది.

**NSD**

## PREZ – JAISALMER:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో భారత వాయుసేన నిర్వహిస్తున్న 'వాయు శక్తి' విన్యాసాన్ని వీక్షించనున్నారు. రాజస్థాన్ లో రెండు రోజుల పర్యటనలో భాగంగా నిన్న జైసల్మేర్ చేరుకున్నారు. విన్యాసానికి ముందు, స్వదేశీ తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్'లో ఆమె విహరిస్తారు. 'ప్రచండ్' భారతదేశంలో రూపకల్పన చేసి అభివృద్ధి చేసిన తొలి యుద్ధ హెలికాప్టర్ కాగా, దీనిని Hindustan Aeronautics Limited తయారు చేసింది. ఎడారులు నుంచి ఎత్తైన ప్రాంతాల వరకు విభిన్న భౌగోళిక పరిస్థితుల్లో పనిచేయగల సామర్థ్యం దీనికి ఉంది. అనంతరం పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించే వాయు శక్తి ప్రదర్శనలో భారత వాయుసేనకు చెందిన వివిధ విమానాలు తమ సామర్థ్యాలను ప్రదర్శిస్తాయి. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా హాజరవుతారు.

**NSD**

**REV--VAISHNAW-RAILWAYS**

ఈ ఏడాది 52 వారాల్లో 52 సంస్కరణలను అమలు చేయాలనే భారతీయ రైల్వేల సంకల్పంలో భాగంగా మరో రెండు సంస్కరణలను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు ప్రకటించారు. ఢిల్లీలో పత్రికా సమావేశంలో ఆయన మూడవ సంస్కరణగా "రైల్ టెక్ పాలసీ"ని ఆవిష్కరించారు. రైల్వేల్లో సాంకేతికతను విస్తృత స్థాయిలో అమలు చేయడం ఈ పాలసీ ముఖ్య లక్ష్యమని మంత్రి తెలిపారు. ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు విద్యాసంస్థలను భాగస్వాములుగా చేసుకుని రైల్వేల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే భారతీయ రైల్వేల ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రైల్ టెక్ పాలసీ ద్వారా సాంకేతికతను వ్యవస్థీకృతంగా భారీ స్థాయిలో రైల్వేల్లో ప్రవేశపెట్టేందుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

**బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

ఇంటర్ సెట్

తెలంగాణలో ఈ రోజు జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం English Paper I  పరీక్షకు ఈరోజు Set :-C ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

**MS**

## REV. SUNETRA PAWAR NCP PREZ

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునీతా పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిన్న ముంబైలోని వోర్లీలో జరిగిన ఎన్‌సీపీ జాతీయ మహాసభ 2026లో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాజ్యసభ ఎన్నికలకు అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. తన నాయకత్వంపై విశ్వాసం ఉంచిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు కార్యకర్తలకు సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో, కొత్తగా ఎన్నికైన ఎన్‌సీపీ జాతీయ అధ్యక్షురాలు సునేత్రా పవార్ కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

## INDIAN RAILWAYS – AGNIVEERS:

పదవీ విరమణ అనంతరం అగ్నివీరులు సేవలో ఉన్న సైనికులకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఒక సహకార ఒప్పందంపై భారతీయ రైల్వేలు భారత సైన్యం సంతకాలు చేశాయి. సైనిక సేవల నుంచి పౌర వృత్తుల్లోకి మార్పు సులభంగా జరగడం, అలాగే రైల్వేల్లో ఉన్న ఉద్యోగావకాశాలపై అవగాహన పెంపొందించడం దీని లక్ష్యం. ఈ విధానంలో భాగంగా, మాజీ సైనికులకు లెవల్-2 అంతకంటే పై స్థాయి పోస్టుల్లో 10 శాతం హారిజాంటల్ రిజర్వేషన్, లెవల్-1 పోస్టుల్లో 20 శాతం రిజర్వేషన్ కల్పించారు.

**NSD**

## WB - VOTER LIST PUBLICATION:

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పశ్చిమ బెంగాల్ తుది ఓటర్ల జాబితా రేపు విడుదల కానుంది. న్యాయ పరిశీలనలో ఉన్న ఓటర్ల పేర్లు కూడా ఇందులో చేర్చబడతాయి. రాష్ట్రంలో ప్రారంభంలో 7 కోట్ల 66 లక్షల ఓటర్లు ఉండగా, మరణించిన, వలస వెళ్లిన, గల్లంతైన నకిలీ ఓటర్లుగా గుర్తించిన సుమారు 58 లక్షల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. మిగిలిన 7 కోట్ల 8 లక్షల ఓటర్ల పేర్లు తుది జాబితాలో ఉంటాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఖండించింది. తుది జాబితా ప్రచురణ అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు పరిష్కరించబడిన కేసులు జాబితాలో చేర్చబడతాయని అధికారులు తెలిపారు. పరిష్కారం కాని కేసుల పక్కన “Adjudication” లేదా “Deleted” అని సూచిస్తారు.

**NSD**

## AFGHAN ATTACKS PAK

ఈ వారం ప్రారంభంలో పాకిస్తాన్, అఫ్గాన్ సరిహద్దు ప్రాంతాలపై వైమానిక దాడులు జరిపిన నేపథ్యంలో, అఫ్గానిస్తాన్ గత రాత్రి పాకిస్తాన్‌పై ప్రతీకార దాడిని ప్రారంభించింది. ఒక పత్రికా ప్రకటనలో అఫ్గానిస్తాన్ జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిన ప్రకారం, డ్యూరండ్ లైన్ వెంబడి పాకిస్తాన్ సైనిక స్థావరాలపై భారీ దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 55 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, రెండు సైనిక స్థావరాలు 19 పోస్టులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడులు పక్తికా, పక్తియా, ఖోస్ట్, నంగర్‌హార్, కునార్ నూరిస్తాన్ ప్రావిన్సుల సమీపంలో డ్యూరండ్ లైన్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక దళాలను లక్ష్యంగా చేసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఈ ఆపరేషన్లలో నిర్దేశించిన లక్ష్యాలు యథావిధిగా సాధించామని అఫ్గానిస్తాన్ పేర్కొంది. నాలుగు గంటల పాటు కొనసాగిన ఈ చర్యల్లో, అఫ్గాన్ దళాలు డజన్ల కొద్దీ తేలికపాటి భారీవర్గ ఆయుధాలు, గోలాబారం సైనిక సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.

**NSD**

## ICC T20 WORLD CUP:

ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్‌లో భారత్ జింబాబ్వేపై 72 పరుగుల తేడాతో విజయం సాధించింది. చెన్నైలోని ఎం.ఏ.చిదంబరం స్టేడియంలో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ నిర్ణయించిన 257 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు ప్రయత్నించిన జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేసింది. బ్రియన్ బెన్నెట్ 97 పరుగులతో అజేయంగా నిలిచినా ఫలితం మారలేదు. భారత బౌలర్ హర్షదీప్ సింగ్ 3 వికెట్లు తీశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా 50 పరుగులతో అజేయంగా నిలిచారు. తదుపరి మ్యాచ్‌లో భారత్, వెస్టిండీస్‌తో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో తలపడనుంది.

మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌పై 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ 176 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.

**NSD**

**CANADA PM INDIA VISIT:** Prime Minister of Canada, Mark Carney, will pay an official visit to India from today untill to 2nd of March. This will be Prime Minister Carney's first official visit to India. External Affairs Ministry said in a statement that Prime Minister Carney will arrive in Mumbai today. Over the next two days, he will participate in separate business engagements, interact with Indian and Canadian CEOs, industry and financial experts, innovators, educators as well as Canadian Pension Funds based in India. Prime Minister Carney will arrive in New Delhi on 1st of March. The next

day, Prime Minister Narendra Modi and the Canadian Prime Minister will hold delegation-level talks at Hyderabad House. Both leaders will review the progress achieved till date across diverse areas of the India - Canada Strategic Partnership. They will also take stock of ongoing cooperation in key pillars including trade and investment, energy, critical minerals, agriculture, education, research and innovation, and people-to-people ties. The two leaders will also exchange views on regional and global developments. Prime Minister Modi and Prime Minister Carney are also scheduled to attend the India-Canada CEOs Forum scheduled later in the day. Our correspondent reports that the visit comes at an important juncture in normalization of India-Canada bilateral relations. The two Prime Ministers have earlier agreed to pursue a constructive and balanced partnership grounded in mutual respect for each other's concerns and sensitivities, strong people-to-people ties, and growing economic complementarities. The forthcoming meeting between the leaders will provide an opportunity to reaffirm the positive momentum and shared vision of India and Canada in building a forward-looking partnership.

**PM-WEBINAR:** Prime Minister Narendra Modi will address the Post Budget Webinar on "Technology, Reforms and Finance for Viksit Bharat" tomorrow morning through video conferencing. The webinar will entail discussions on public capex, infrastructure, banking sector reforms, financial sector architecture, deepening capital markets, and ease of living through tax reforms. The webinar is the first in a series of Post Budget Webinars being organised on key themes emerging from the Union Budget 2026-27. These webinars aim to draw lessons from past experiences and obtain structured feedback from participants to strengthen and ensure outcome-oriented implementation of the Budget announcements for Financial Year 2026-27, drawing upon the practical experience and insights of diverse stakeholders. They will bring together stakeholders from industry, financial institutions, market participants, Government, industry regulators and academia to deliberate on effective implementation pathways for key Budget announcements.

**CDS-DRDO CONCLAVE:** Chief of Defence Staff General Anil Chauhan today said that India will not be deterred by nuclear blackmail, emphasising that Chemical, Biological, Radiological and Nuclear (CBRN) should be considered more as an environment than a threat. Inaugurating the CBRN Conclave in New Delhi, General Chauhan underlined the need to brace oneself to operate in contaminated environments. He stressed the need to stay ready with indigenous, state-of-the-art CBRN defence equipment, including early warning systems, lightweight Individual Protective Equipment, and specialised gadgets to carry out coordinated operations in synergy with military and civilian establishments. The two-day conclave is being organised by the Defence Research and Development Organisation (DRDO). The conference focuses on enhancing national resilience by incorporating stakeholders' perspectives into training and the infusion of technologies. This will enhance the preparedness of security agencies in coordinated response for handling any CBRN event. The conclave brings together experts and policymakers from the Armed Forces, Central Armed Police Forces (CAPFs), and the National Disaster Response Force (NDRF) with the aim of strengthening India's response to CBRN threats.

**PREZ – JAISALMER:** President Droupadi Murmu will witness the Indian Air Force's Exercise 'Vayu Shakti' in Jaisalmer, Rajasthan today. President Murmu arrived in Jaisalmer last evening on a two-day visit to the state. The Defence Ministry has informed that prior to the exercise, the President will fly a sortie in indigenous Light Combat Helicopter (LCH) - 'Prachand'. The mission will be undertaken as a two aircraft LCH formation, with Chief of the Air Staff, Air Chief Marshal Amarpreet Singh, flying in the second LCH. Notably, the LCH 'Prachand' is India's first indigenously designed and developed combat helicopter, manufactured by Hindustan Aeronautics Limited (HAL). The helicopter has been designed to operate across diverse terrains, ranging from deserts to high-altitude regions. After this, the President will attend the Indian Air Force's mega demonstration 'Vayu Shakti' at the Pokhran Field Firing Range near the India-Pakistan border in the evening. During the event, various aircraft of the Indian Air Force will showcase their operational capabilities. Besides the President, Defence Minister Rajnath Singh and Chief Minister Bhajanlal Sharma will also be present at the programme.

## REV. SUNETRA PAWAR NCP PREZ

The Nationalist Congress Party (NCP) has unanimously elected Maharashtra Deputy **Chief** Minister Sunetra Pawar as party's National President. The decision was taken at NCP's National Convention 2026 held in Worli, Mumbai yesterday. The party also announced Ajit Pawar's son Parth Pawar as its candidate for the Rajya Sabha elections. In a social media post, the newly elected NCP President, Sunetra Pawar, expressed gratitude towards party's senior leaders, office-bearers and workers for showing trust in her leadership. Ms Pawar said that the void created by the departure of Ajit Pawar still unsettles the heart. She further said that farmers are at the center of her party's ideology and the NCP will focus on increasing the use of modern technology and artificial intelligence to make farming more profitable.

**WB - VOTER LIST PUBLICATION:** On the instructions of the Supreme Court, the incomplete final voter list of West Bengal will be published tomorrow, including the names of those voters whose documents and information are still under judicial verification in the SIR process. According to commission sources, at the beginning of the SIR process, the state had more than 7 crore 66 lakh voters. From that, about 58 lakh names of deceased, relocated, missing, and fake voters have already been excluded from the draft list. The names of the remaining 7 crore 8 lakh voters in the draft list will appear in the final list. Meanwhile, the Election Commission has dismissed the claim of Chief Minister Mamata Banerjee that 1 crore 20 lakh names might be excluded from the final voter list. When asked about this, the state's Chief Electoral Officer Manoj Kumar Agarwal clearly stated that he does not have any specific figures at this moment, and the list will be published according to Supreme Court's directives.

He said after the final list is published tomorrow, until the election notification is issued, those cases that are resolved and approved will be considered part of the final list. For unresolved cases, the words "Adjudication" or "Deleted" will be marked beside the names.

**ICC T20 WORLD CUP:** In the ICC Men's T20 World Cup, India defeated Zimbawe by 72 runs in a crucial Super Eight match at the MA Chidambaram Stadium in Chennai last night. Chasing a huge target of 257 runs set by India, the Sikandar Raza led Zimbawe managed to score 184 runs at the loss of 6 wickets in 20 overs. Opening batter Brian Bennett's unbeaten innings of 97 runs went in vain. For India, Harshdeep Singh bagged highest 3 wickets. Earlier, Zimbawe won the toss and opted to bowl. Batting first, the Suryakumar Yadav led Men in Blue scored 256 for 4 in the stipulated 20 overs. Hardik Pandya remained unbeaten at 50 runs, while Tilak Verma also made 44 runs to give India a strong finish. Returning back to form, Opening batter Abhishek Sharma made 55 runs. India will next face West Indies in their last Super Eight clash on Sunday at the iconic Eden Gardens in Kolkata. The result of this match will decide India's fate in the tournament. In another match yesterday, South Africa defeated West Indies by 9 wickets at the Narendra Modi Stadium in Ahmedabad. South Africa comfortably achieved the target of 177 runs by only losing 1 wicket in 16.1 overs. Earlier, after being invited to bat first, West Indies scored 176 for 8 in stipulated 20 overs.